తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## శిరిడిసాయినగర్ రైలుకు పూజలు

కుప్పం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :



చెన్నై-శిరిడిల మధ్యతిరిగే సాయినగర్ ఎక్స్‌ప్రెస్ రైలుకు బుధవారం కుప్పంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. వారానికి మూడు రోజులపాటు తిరిగే ఈ రైలుకు చిత్తూరు ఎంపి రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్‌లు చొరవ చూపడంతో కుప్పంలో బుధవారం నుంచి రైల్వే ఉన్నతాధికారులు స్టాపింగ్‌కు అనుమతులు ఇచ్చారు. దీంతో బుధవారం కుప్పం రైల్వే స్టేషన్‌లో సాయినగర్ రైలుకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపి రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ చైర్మన్ డా॥సుధీర్, ఏఎంసి చైర్మన్ విధ్యాసాగర్, ఎంపిపి అశ్విని, సాయిమాతా సేవాట్రస్ట్ వ్యవస్థాపకుడు జగదీష్‌బాబు, కౌన్సిలర్ సోమశేఖర్, పిఐడిసి డైరక్టర్ నందకుమార్ పాల్గొన్నారు.



శ్రీకృష్ణాష్టమి సందర్భంగా గోపిక, శ్రీకృష్ణుని వేషధారణలో అలరించిన చిన్నారులు చేతన్ సాయి, వహీన్‌రెడ్డి, సాన్విక

## కాణిపాకంలో బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

కాణిపాకం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి వారి దేవస్థానంలో ఈనెల 18 నుండి జరుగనున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్స వాల గడువు దగ్గర పడుతుండడంతో ఏర్పాట్లు వరవేగంగా సాగుతున్నాయి. దేవస్థానంలో ఈనెల 18 నుండి స్వామివారి వార్షిక బ్రహ్మోత్స వాలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ప్రధాన ఆలయంతో పాటు పరివార ఆలయాలకు రంగులు వేయడం, ప్రధాన ఆలయంలో రంగవల్లులు తీర్చిదిద్దడం, విద్యుత్ దీపాలంకరణ వంటి పనులు పూర్తి చేయడంతో బ్రహ్మోత్స వాల ఏర్పాట్లు దాదాపు పూర్తయింది. విద్యుద్దీపాల కటౌట్‌లు, ఆర్చిల ఏర్పాటు చేస్తున్నారు.



## దేవుని ఉత్సవాలకు
# కొండంతా ముస్తాబు

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:

తిరుమలేశునికి జరగనున్న రెండు బ్రహ్మోత్స వాల్లో మొదటిది ఈనెల 18నుండి 26వరకు జరిగే సాలకట్ల బ్రహ్మోత్స వాలకు తిరుమల ముస్తాబవుతోంది. తొమ్మిదిరోజులపాటు జరిగే వాహనసేవల వీక్షణకు ప్రముఖులతో బాటు సామాన్యభక్తులు లక్షలాదిగా తరలివచ్చే అవకాశం ఉంది. భక్తకోటికి స్వాగతం పలుకుతూ కొండంతా విద్యుద్దీపాల ఆర్చిలు, స్వాగత తోరణాలు, ఏడుద్వారాల ఆర్చిలు, పుష్ప ప్రహరీలు, అలంకరణలు, బంగారు రథం, మహారథం తదితర వాటికి రంగులు వేయడం, చిన్నచిన్న మరమ్మతులు చేసి సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఆలయ మాఢవీధుల్లో, ఆలయం ముందు, వాహనమండపం ప్రాంతాల్లో రంగురంగుల రంగవల్లులు తీర్చిదిద్దారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఈఓ ఏవి ధర్మారెడ్డి అన్ని విభాగాలను ఉత్తేజపరిచి ఏర్పాట్లు అదరహోఅనేలా చేయిస్తున్నారు.



# 15 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపెయిన్ ప్రారంభం

### జగనన్న ఆరోగ్య సురక్షకార్యక్రమం మెడికల్ క్యాంపు సెప్టెంబర్ 30 నుండి ప్రారంభం: కలెక్టర్ వెంకటరమణా రెడ్డి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ వెంకటరమణా రెడ్డి

తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపెయిన్ ఈ నెల 15వ తేది నుంచి ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ వెంకటరమణా రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంకు సంబంధించి సిఎం క్యాంపు కార్యాలయం నుండి స్పెషల్ సిఎస్ పూనమ్ మాలకొండయ్య రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖ స్పెషల్ సిఎస్ కృష్ణబాబు తదితరులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా కలెక్టర్, జేసి డీకే బాలాజీ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సంబంధిత అధికారులతో కలిసి స్థానిక కలెక్టర్ బంగ్లా నుండి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సిఎస్ పూనమ్ మాలకొండయ్య మాట్లాడుతూ మొదట సెప్టెంబర్ 15 నుండి క్షేత్ర స్థాయిలో గృహ సందర్శన పరిశీలన అనంతరం ఈ నెల 30 నుంచి క్షేత్ర స్థాయిలో వివిధ ప్రాంతాలలో ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించాలని ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి వివిధ కమిటీలతో పాటు ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ నుంచి ప్రత్యేక డాక్టర్లు, ఆరోగ్య శ్రీ కి సంబంధించిన డాక్టర్లు కూడా పాల్గొంటారని, ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు మూత్ర రక్త పరీక్షలు ఈసిజీ లాంటి పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సి న వైద్య సహాయంతో పాటు మందులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం క్షేత్ర స్థాయిలోకల్పించాలని ఆయన అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో వ్యాధులను ముందుగానే గుర్తించి వాటికి మెడికల్ కానయంపులు ఏర్పాటు చేసి చికిత్స అందించడం అవసరమైతే రెఫరల్ హాస్పిటల్‌లకు పంపడం, ఆరోగ్య శ్రీ అనుసంధానం ద్వారా చికిత్స అందించడం అని ప్రజలు ఆరోగ్యం కొరకే ఈ కార్యక్రమం అని తెలిపారు. అలాగే జగనన్న ఆరోగ్య సురక్షకార్యక్రమం మెడికల్ క్యాంపు సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభిస్తారని క్షేత్ర స్థాయిలో వివిధ రకాల వ్యాధుల గుర్తింపు కొరకు వాలంటీర్లు ఏఎన్ఎం గృహ సందర్శన చేయాల్సి ఉంటుందని, జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపెయిన్ తేదీలు తదితర వివరాలు వాలంటీర్లు తెలిపేలా ఉండాలని, ఏఎన్ఎంలు గృహ సందర్శనలో అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి రిపోర్టులు క్యాంపెయిన్ నాటికి డాక్టర్లకు అందుబాటులో ఉండేలా సిద్ధం చేయాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మెడికల్ క్యాంప్‌లు క్షేత్ర స్థాయిలో ఈ నెల సెప్టెంబర్ 30 నుండి ప్రారంభం అవుతాయని ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యం వ్యాధులను ముందుగానే గుర్తించి వాటికి మెడికల్ క్యాంపులు నిర్వహించి చికిత్స అందించడం, అవసరమైతే రెఫరల్ హాస్పిటల్ క్యాంపులు నిర్వహించి చికిత్స అందించడం, అవసరమైతే రెఫరల్ హాస్పిటల్‌కు పంపి ఆరోగ్య శ్రీ అనుసంధానం చేయడం ద్వారా ప్రజల మెరుగైన ఆరోగ్యం కొరకే అని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణ రెడ్డి అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో డిపిఓ రాజశేఖర్ రెడ్డి, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని జయలక్ష్మి, డిఈవో వి. శేఖర్, డిపిఎంఓ శ్రీనివాసులు, జిల్లా ఆరోగ్య శ్రీ సమన్వయకర్త రాజశేఖర్ రెడ్డి, జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారిని సుశీల దేవి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి
# మరో ముందడుగు

### బుధ, శుక్రవారాల్లో మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం
### రేపు ఐరాల నుండి శ్రీకారం - ఇన్‌ఛార్జీ కలెక్టర్ పి.శ్రీనివాసులు

కాణిపాకం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం మరో ముందడుగు వేస్తూ నిర్ణయం తీసుకొంది. ఈ మేరకు ప్రభుత్వం జిఓనెం.1775 జారీ చేసింది. ఈ మేరకు ప్రతి వారంలో బుధ, శుక్రవారాల్లో మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కచ్చితంగా పాల్గొనాలని, ఈ కార్యక్రమం ద్వారా క్షేత్ర స్థాయిలోనే ప్రజా సమస్యలను పరిష్కరించి ప్రజలకు మరింత మేలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుతం జగనన్నకు చెబుదాం జిల్లా స్థాయి కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా స్థాయి అధికారు పాల్గొంటున్నారని, ఇకపై జరిగే మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జిల్లా స్థాయి అధికారులు, ప్రత్యేక అధికారులు, మండల, గ్రామ స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు మండలాల్లో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగస్వాములై క్షేత్ర స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అక్కడికక్కడే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రం ఐరాలలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంకు శ్రీకారం చుట్టనన్నామన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్, మండల, గ్రామ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు. సెప్టెంబర్ 8: పూతలపట్టు నియోజకవర్గం, మండల కేంద్రం ఐరాల, 13న పుంగనూరు నియోజకవర్గం మండల కేంద్రం సోమల, 15న కుప్పం నియోజకవర్గం, మండల కేంద్రం రామకుప్పం, 20న పలమనేరు నియోజకవర్గం, మండల కేంద్రం పెద్దపంజాణి, 22న చిత్తూరు నియోజకవర్గం, మండల కేంద్రం గుడిపాల, 27న జిడినెల్లూరు నియోజకవర్గం, మండల కేంద్రం వెదురుకుప్పం, 29న నగరి నియోజకవర్గం, మండల కేంద్రం విజయపురంలో నిర్వహించనున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు.

# ప్రపంచ స్థాయి నగరంగా తిరుపతి

### మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి



మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి

తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

తిరుపతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి స్పష్టం చేసారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ తిరుపతికి రెండవ పైప్ లైన్ 40 కోట్ల వ్యయంతో నిర్మించాలన్న నిర్ణయం తీసుకున్న టిటిడి పాలకమండలికి కృతజ్ఞతలు తెలిపారు. 86 శాతం పూర్తయి ఈ తాగునీటి పైప్ లైన్ వలన తిరుమలలో కూడా నీటి ఎద్దడిని తగ్గించవచ్చని, ఈ రెండో పైప్ లైన్‌తో తిరుపతికి మరో 20 ఏళ్ల వరకు నీటి సమస్య ఉండదన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణంలో భాగంగా కరకంబాడి నుండి తిరుచానూరుకు 80 అడుగుల రోడ్డు మార్గాన్ని వేయనున్నామన్నారు. తిరుపతి ప్రజల ఎన్నో ఏళ్ల కల అయినటువంటి ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పూర్తి చేయనున్నామని, ఇందులో 5431 ఇళ్లకు పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. మరో 7800 ఇళ్ల పట్టాలకు త్వరలో రెగ్యులరైజ్ చేస్తామన్నారు. ప్రతిపక్ష నాయకులు మేము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారని, గతంలో టిడిపి నాయకులు నగర పాలక సంక్షేమాన్ని పట్టించుకోలేదని, నగరాన్ని అభివృద్ధి చేయలేదని తెలిపారు. తిరుపతి ప్రజల కష్టాలను తీర్చే నాయకుడిని ఎన్నుకోవాలి తప్ప స్వార్ధ ప్రయోజనాలు, స్వలాభం చూసుకునే నాయకులు ఎందుకన్నారు. ఏళ్ల తరబడి ప్రజలుఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తున్న ఏకైక పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనే అని ఆయన ధీమా వ్యక్తం చేసారు. అధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతిని స్వచ్ఛ తిరుపతిగా ఉంచాలని, స్వచ్ఛ భారత్ నినాదాన్ని బీజేపీ పార్టీ తీసుకొచ్చిందని చెబుతూ ఇక్కడ తిరుపతిని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా చేస్తామంటే ఇక్కడి బిజెపి నాయకులు అడ్డుకోవాలని చూడడం తగదన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తిరుపతి అభివృద్ధిని ఎవ్వరూ అడ్డుకోలేరని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి స్పష్టం చేసారు.

## చేతికర్రలే
# క్రూరమృగాల నుంచి రక్షణ !

### కాలినడక భక్తులకు ఉచితంగా అందజేత



తిరుమల, సెప్టెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:

దట్టమైన శేషాచలంఅటవీప్రాంతంలో ఉన్న అలిపిరి కాలినడక మార్గంలో నడచివచ్చే భక్తులకు క్రూరమృగాల నుండి రక్షణ కల్పించేందుకు టిటిడి చేతికర్రలు అందిస్తోంది. ఈ కర్రలను అలిపిరి వద్ద భక్తులకు నిరాటంకంగా అందిం చేలా చూస్తారు. ఇందుకు అవసరమైన 20వేల చేతికర్రల్లో మొదటివిడతగా 10వేల కర్రలు వచ్చాయి. ఈ కర్రలను నడక మార్గంలోనే లక్ష్మీనరసింహస్వామి ఆలయం దాటిన తరువాత అటవీశాఖ సిబ్బంది తిరిగి తీసుకుని తిరుపతికి చేరుస్తారు. బుధవారం సాయంత్రం అలిపిరి కాలినడకమార్గంలో మెట్లపై నడచివచ్చే భక్తులకు చేతికర్రలను టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈఓ ఏవి ధర్మారెడ్డిఅందజేశారు. గ్రామాల్లో, అటవీసరిహద్దు ప్రాంతాల్లో ప్రజలు పొలాలకు, అడవులకు వెళ్ళేటప్పుడు చేతిలో కర్రలను తోడుగా తీసుకెళ్ళడం ఇప్పటికీ జరుగుతోందని ఛైర్మన్ తెలి పారు. భక్తులు గోవిందనామస్మరణచేస్తూ కర్రలను మెట్లపైకొడుతూ కొండకు చేరుకోవాలని ఈఓ ధర్మారెడ్డి కోరారు.

## చక్కెర ఫ్యాక్టరీని అమ్ముకుంటే
# ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధం

### సుధీర్‌రెడ్డి



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో గాజులమండ్యంలో ఉన్న చక్కెర కర్మాగారంలో రాష్ట్ర మంత్రి రోజా, ఎంఎల్‌సి డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం, ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డిలు పచ్చకండువా కప్పుకుని వారికి చెక్కులు ఇవ్వడం కాదని, పాదయాత్రలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. చక్కెర కర్మాగారాన్ని నమ్ముకుని వందలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారని, దీన్ని మూసివేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని ఆరోపించారు. శ్రీకాళహస్తి ఎంఎల్ఏ చేస్తున్న అవినీతి అక్రమాలు పెచ్చుమీరాయని, చక్కెరఫ్యాక్టరీని వేలం వేసేందుకు చర్యలుతీసుకుంటే తానే స్వయంగా ఆమరణ నిరాహారదీక్షకు దిగుతానని హెచ్చరించారు. మంత్రులు, ఎంఎల్ఏ కోట్లు అవినీతి సంపాదన దోచుకుంటున్నారని వివరించారు. ఎన్నో అవినీతి అక్రమాలు ఆపాలని స్వామివారితో పెట్టుకుంటే ఎవరికి పుట్టగతులు ఉండవని, గత ఎన్నికల్లో జగన్‌ను ఎలా గెలిపించారో, ఈసారి ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోతారన్నారు. పథకాలు ఎవరు అడిగారు. గ్రామాల్లో అభివృద్ధి శూన్యం అన్నారు. ప్రజలకు ఇచ్చే నగదులో మధ్యవర్తులు తమ జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. చక్కెరఫ్యాక్టరీనీ అమ్ముకుంటే చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.

### నారావారిపల్లి, పులివర్తివారిపల్లిలో
# పోలింగ్ బూత్‌లను తొలగించడం దారుణం

### చెవిరెడ్డి రాజకీయ పిచ్చి పరాకాష్టకు చేరుకుంది : పులివర్తి నాని

చంద్రగిరి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:

ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాజకీయ పిచ్చి పరాకాష్టకు చేరుకుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పులివర్తి నాని దుయ్యబట్టారు. ఈ మేరకు బుధవారం ఆయన సుధీర్ఘమైన ప్రెస్‌నోట్‌ను విడుదల చేశారు. నియోజకవర్గంలోని అత్యంత ప్రధాన మైన నారావారిపల్లి, పులివర్తివారిపల్లిలో పోలింగ్ బూత్‌లను ఏకపక్షంగా తొలగించడం దారుణమన్నారు. సాక్షాత్తూ మాజీ ముఖ్యమంత్రి సొంతూరు ఒకటైతే ఎంఎల్ఏ అభ్యర్తిగా నా సొంతూరు మరొకటి కావడం రాజకీయంగా ఇటువంటి చర్యలు పిచ్చికి పరాకాష్ట కాదా అంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకత, టిడిపి పట్ల ప్రజల్లో పెరిగిన స్పందనకు బెంబేలెత్తిన చెవిరెడ్డి ప్రతి పోలింగ్ బూత్‌లోనూ దొంగ ఓట్లను చేర్చుకోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికే టిడిపి దొంగ ఓట్లకు వ్యతిరేకంగా చేసిన పోరాటంతో రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘాలు స్పందించి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దీంతో జిల్లా కలెక్టర్ స్వయంగా తనిఖీలు చేసినట్లు వివరించారు. అయినప్పటికీ తనిఖీలు పూర్తయ్యాక తిరిగి ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో అధికారుల సహకారంతో 200 దొంగ ఓట్లు చేర్చుతున్నట్లు ఆరోపించారు. దొంగ ఓట్లకు వ్యతిరేకంగా తాము అలుపెరుగని పోరాటం చేస్తామన్నారు. అవసరమైతే దొంగ ఓట్లపై కోర్టు ఆశ్రయించనున్నట్లు తెలిపారు.

చంద్రగిరి నియోజకవర్గంలోని దొంగ ఓట్ల దుస్థితిలో జాతీయ ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల సంఘం, ప్రభుత్వం నుండి తగిన స్పందన లభించని పక్షంలో ఎన్నికలను బహిష్కరించవలసివస్తుందని హెచ్చరించారు.

తిరుపతి,అలిపిరి డిపోల్లో డిపిటిఓ ఆకస్మిక తనిఖీ
కన్నులపండువగా శ్రీకృష్ణుడికి పుష్పయాగం
4లో

# రెండు వేలిముద్రలతో సతమతం...?

### మందగించిన రేషన్ పంపిణీ

కోట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

ప్రజా పంపిణీ వ్యవస్థలో తరచూ తీసుకువస్తున్న సంస్కరణలతో సరకుల పంపిణీకి విఘాతం ఏర్పడుతోంది. కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ వరకు ఉచిత బియ్యం సరఫరా చేయనుంది. దీనికి సమాంతరంగా రాష్ట్ర ప్రభుత్వం కిలో రూ 1 చొప్పున బియ్యాన్ని పేదలకు అందించాల్సి ఉంది. కేంద్రం ఇచ్చే బియ్యాన్నే రాష్ట్ర ఇస్తున్నట్లు చూపుతూ ..డబుల్ రేషన్ కు కొన్ని నెలలగా మంగళం పాడారు. ఇక్కడే చిక్కు వచ్చి పడింది. జాతీయ ఆహర భద్రత చట్టం ( ఎన్ఎఫ్ఎస్ఏ ) పరిధిలోని అంత్యోదయ ,ఎస్సీ,ఎస్టీ వర్గాల రేషన్ కార్డు లబ్ధిదారులు కేంద్రం ఇచ్చే బియ్యం కోసం ఒక సారి.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పంచాదార కోసం, మరో సారి ఈ పోస్ యంత్రంలో వేలి ముద్ర వేయాల్సి వస్తోంది. దీంతో తీవ్ర జాప్యం జరిగి గడువులోగా పేదలకు రేషన్ సరకుల నూర శాతం పంపిణీ చేయలేకపోతున్నారు.సిద్ధవరం లో కూడా రెండు నెలలగా సరకులు ఇవ్వలేదని గత నెలలో జరిగిన జగన్నన సురక్ష కార్యక్రమంలో అధికారులను ఆగ్రాస్థులు నిలదీశారు.

**వాహనాల వద్ద నిరీక్షణ:**

ఇంటింటికీ రేషన్ ఇస్తామని చెబుతున్నా.. వీధుల్లో వాహనాలు నిలిపి సరకులు బట్వాడా చేస్తున్నారు. దీంతో అక్కడ ఒకే సారి పదుల సంఖ్యలో లబ్దిదారులు నిరీక్షించాల్సి వస్తోంది. రెండు సార్లు వేలి ముద్రల నమోదుతో లబ్దిదారులు విసుగెత్తిపోతున్నారు. తరచూ సాఫ్ట్ వేర్‌లో మార్పులు చేయడం పంపిణికి తలనోప్పిగా మారింది. గతంలో మాదిరి ఇవే విధానం అమలు చేయాలని ఎండీయూ ఆపరేటర్లు ఈనెల ఒకటిన నిరసనకు దిగారు. మార్పు చేస్తామని హామీ ఇవ్వడంతో సరకుల పంపిణీకి మొదల పెట్టారు. గతంలో రోజుకు 150 కార్డులకు బియ్యం ఇచ్చేవారమని నేడు రోజుకు 50 కార్డుల కూడా బియ్యం ఇవ్వలేకపోతున్నామని ఎండియూ ఆపరేట్ల ఆరోపిస్తున్నారు. బియ్యం తర్వాత సరకుల వేలి ముద్ర వేసే సమయంలో సర్వర్ స్పందించకపోతే కార్డు దారులు వెళ్లిపోతున్నారు.తర్వాత సరకులు వెళ్లాంటే ఎండియూ వాహనలు అందుబాటులో ఉండటంలేదు. ఇలా ప్రజా పంపిణి వ్యవస్థ అవస్థల వలయంలో చిక్కుకుంది.

..............................




చెందోడులో ఎండియూ వామనం వద్ద కార్డుదారులు

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

వెదురుకుప్పం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు పురస్కరించుకుని బుధవారం సాయంత్రం ఘనంగా పూజలు చేసి వేడుకలు నిర్వహించారు. ఆయలం శుద్ధి చేసి విద్యుత్ దీపాలతో అలంకరణ చేసి చలువు పందిరులు వేయించారు. అనంతరం విశేష పూజలు నిర్వహించి శ్రీకృష్ణుని మూలవిరాట్, ఉత్సవమూర్తి విగ్రహాంకు ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేపట్టారు. పెద్ద సంఖ్యలో భక్తులు తమ చిన్నారులను చిన్నికృష్ణుని వేషదారణలో అలంకరించి ఆలయం వద్ద తీసుకువచ్చి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. పురోహితులు వేదమంత్రాల నడుమ భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు దైవదర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంకు సభాపతి రెడ్డి ఉభయదాతలుగా వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉమాపతి రెడ్డి, నిర్వహకులు హరినాధ రెడ్డి, కృష్ణా రెడ్డి,ఆంజనేయులు రెడ్డి, కొండా రెడ్డి, నీరజారాధాకృష్ణా రెడ్డి, జయరాం, జీవన్‌బాబు, పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకంకు కూరగాయలను అందించండి

కాణిపాకం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామివారి దేవస్థానంలో జరుగనున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేసేందుకు వీలుగా దాతలుకూరగాయలను దేవస్థానంకు విరాళంగా అందజేయాలని ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు తెలిపారు. దేవస్థానంలో జరుగనున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 18 నుండి అక్టోబర్ 8 వరకు స్థానిక నిత్యాన్నదాన భవన్‌లో ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు నిరంతరాయంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేయనున్నట్లు తెలిపారు ఇందుకు అవసరమైన వివిధ రకాల కూరగాయలను దాతలు ఆలయానికి విరాళంగా అందజేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## బంగారుపాళ్యంలో కృష్ణాష్టమి వేడుకలు

బంగారుపాళ్యం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:



మండల కేంద్రం బంగారుపాళ్యం నందు శ్రీకృష్ణా జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాలుగు వీధుల నడుమ ఇందూ సేవాసమితి ఆధ్వర్యంలో ఈకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీకృష్ణుని ప్రతిమను వుంచి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యంలో భక్తులు శ్రీకృష్ణుని దర్శించుకున్నారు. వారికి నిర్వహకులు ఉచితంగా తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈఉత్సవాలను ఇందూ సేవాసమితి నిర్వహకులు డి.బాలాజీ, ధనంజయలు నిర్వహించారు.

## కొబ్బరితోటల తెగుళ్లను రైతులు సకాలంలో నివారించాలి

కుప్పం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



కొబ్బరి తోటలను ఆశించే తెగుళ్లను రైతులు సకాలంలో నివారించాలని ఉద్యానవన అధికారి డింపుప్రియశ్రీ సూచించారు. బుధవారం వెండుగం పల్లిలో కొబ్బరిచెట్లకు ఆశించే నల్లముట్టే పురుగు నివారణపై రైతులకు క్షేత్రస్థాయి శిక్షణ కల్పించ డంతో పాటు రూట్ ఫీడింగ్ గురించి వివరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పురుగు ఆశించి ఎం డిన ఆకును కాల్చివేయా లన్నారు. మోనోక్రోటోఫాస్ మందు 10మి.లీ. లను 10మి.లీ.ల నీటిలో కలిపి చెట్టు వేరును వెతికి ఆ వేరుకు ఈ ద్రావణం కలిపి కట్టాలన్నారు. మందు పెట్టిన 45రోజుల వరకు కాయలు కోయరాదన్నారు.పురుగుసోకి ఎండిన తోటలకు ఒక కిలో యూరియా, రెండు కిలోల సూపర్ ఫాస్ఫేట్, రెండున్నర కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసి నీరు పెడితే చెట్టు త్వరగా కోలుకుని కాపు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో విహెచ్ఎ కార్తీక్, మనోజ్, ఎపిఎం మురుగేష్, రైతులు పాల్గొన్నారు.

## మల్లప్ప కొండపై ఎంపి రెడ్డెప్పచే ఏర్పాట్ల పరిశీలన

కుప్పం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



గుడుపల్లె మండలం మల్లప్ప కొండపై వెలసిన శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయం వద్ద కుంబాభిషేకం ఏర్పాట్లను బుధవారం చిత్తూరు ఎంపి రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్ పరిశీలించారు. ఈనెల 11-13 తేదీల్లో ఆలయ కుంబాభిషేక ం కార్య క్రమాలు చేపట్టనున్నారు. దాదాపు 3కోట్ల వ్యయంతో నిర్మించిన ఆలయంకు కుంబాభిషేకం జరపనున్నారు. ఈ కార్యక్రమంకు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరు కానుండడంతో ఏర్పాట్లను ఎంపి, ఎమ్మెల్సీలు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిపి వరలక్ష్మి, జడ్పీటిసి కృష్ణమూర్తి, సర్పంచ్ అమరనాథ్, యూత్ అధ్యక్షుడు రవి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## కుప్పంలో మహిళా సంఘాలచే ఆహా క్యాంటీన్

కుప్పం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



వైఎస్సార్ చేయూత, ఆసరా పథకాలతో లబ్దిపొంది మెప్మా అధ్వర్యంలో మహిళా సంఘాలు కుప్పం బస్టాండులో ఆహా క్యాంటీన్ ఏర్పాటుచేశారు. బుధవారం చిత్తూరు ఎంపి రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్‌లు ఈ క్యాంటీన్‌ను ప్రారంభించారు. తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం ఈక్యాంటీన్‌లో అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలోమండల కన్వీనర్ హెచ్ఎం మురుగేష్, ఎపిఐడిసి డైరెక్టర్ నందకుమార్, పలువురు కౌన్సిలర్లు, మెప్మా అధికారులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

– ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్

కుప్పంరూరల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని చితూ ్తరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్య క్షుడు భరత్, చిత్తూరు ఎంపి రెడ్డెప్ప, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ పేర్కొ న్నారు. బుధవారం కమతమూరులో వైకాపా నేత నిత్యానంద అధ్వర్యంలో గడపగడపకు మీ ప్రభుత్వం కార్యక్ర మంలో వారు పాల్గొన్నారు. ఈసంద ర్భంగా ఇంటింటా తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల్లో లబ్ది కలిగిస్తామన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఓ పథకంలో లబ్ది కలుగుతోందన్నారు. మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, వైకాపా నేత నిత్యానంద మాట్లాడుతూ కుప్పం ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీ భరత్‌కు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, మండల కన్వీనర్ హెచ్ఎం మురుగేష్, గుడుపల్లె ఎంపిపి వరలక్ష్మి, గంగమ్మగుడి ఛైర్మన్ కెఎ మంజునాథ్‌కుమార్, పెద్దన్న,సలహాదారు ఆర్. శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మాణంకు 18లక్షలు మంజూరు

కుప్పంరూరల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి కమతమూరు గ్రామంలో రోడ్డు పక్కనే ఉన్న కుంట వద్ద కల్వర్టు నిర్మాణంకు 18లక్షల నిధులు మంజూరు చేస్తామని ఎమ్మెల్సీ,జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ పేర్కొన్నారు. బుధవారం గ్రామంలో పర్యటించిన ఆయనకు వైకాపా నేత నిత్యానంద కుంట వద్ద కల్వర్టు లేకపోవడంతో వర్షాలు పడితే ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ భరత్ 18లక్షల నిధులతో కల్వర్టు నిర్మాణంకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగుతున్న ఆమరణ నిరహారదీక్ష

వెదురుకుప్పం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :



గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాలను తిరుపతి జిల్లాలో చేర్చాలని నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జీ పొన్నా యుగంధర్ చేపటిన దీక్ష రెండో రోజు కొనసాగుతుంది. మండల కేంద్రంలోని భారతం మిట్ట కూడలిలో మంగళవారం ఆయన చేపట్టిన దీక్ష రెండో రోజు కొనసాగుతుంది. పలు పార్టీ నాయకులు, వృద్ధులు ఆయనకు సంఘీభావం ప్రకటించి దీక్ష శిభిరంలో కూర్చోడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెదురుకుప్పం మండలం ప్రజలు ఓట్లు కావాలి కానీ ... వారి అభివృద్ధి ఎదుగుదల ప్రజాప్రతినిధులైన, రాష్ట్ర డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న వ్యక్తికి పట్టదా అని ఆయన ప్రశ్నించారు. తిరుపతి జిల్లా లో కలపడంకు కార్వేటినగరం, వెదురుకుప్పం మండలాలు పనికిరావా అని నిలదీశారు. రెండు మండలాల ప్రజల మనోభావలను అర్థం చేసుకుని చిత్తశుద్ధితో ప్రయత్నించి కలిపే ఏర్పాటు చేయాలని లేకుంటే డిప్యూటీ సీఎం నారాయణస్వామి చరిత్ర హీనులుగా మిగులుతారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పురుషోత్తం, మండల యువజన అధ్యక్షులు యతీశ్వర్ రెడ్డి,నాయకులు లోకనాథ నాయుడు, భానుచంద్రా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటా

– మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

బాలాయపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:



పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. మండలంలోని వెంగమాంబపురం గ్రామానికి చెందిన దామా గంగాధర్ మాతృమూర్తి అమరావతమ్మ మృతి చెందడంతో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కర్మక్రియల్లో పాల్గొని కుటుంబసభ్యులను పరామర్శించారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులకు ఏ సమస్య వచ్చినా పార్టీ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అందరికీ అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట మాజజీ ఏఎంసీ చైర్మన్ సి.సి.నాయుడు, మధునాయుడు, లక్ష్మయ్యనాయుడు, శ్రీహరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

– వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



వెంకటగిరి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరి పట్టణం 23వ వార్డులో రామ్‌కుమార్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిం చారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు రాకుంటే వెంటనే ఇప్పిస్తామన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు కావడంలేదన్నారు. సైడ్ కాలువలు కావాలని, నిర్మితమైన టిడ్కో గృహాలు ఇవ్వాలని రామ్‌కుమార్‌రెడ్డిని స్థానికులు కోరారు. విజయదశమికి గృహాలు ఇస్తామని తెలిపారు. సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఛైర్‌పర్సన్ నక్క భానుప్రియ, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్క వెంకటేశ్వరరావు, వైస్‌చైర్మన్ బాలయ్య, వైసీపీ జిల్లా కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, కౌన్సిలర్లు శ్రీనివాసులురెడ్డి, సుబ్బారావు, నారాయణ, వహీదా తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆదేశిస్తే ఎక్కడ నుంచైనా పోటీ చేస్తా

– ఎంఎల్‌సీ బల్లి కల్యాణ చక్రవర్తి

కోట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశిస్తే ఆయన మాటను శిరసావహించి ఎక్కడి నుంచి అయినా పోటీ చేసేందుకు సిద్ధమని ఎంఎల్‌సి బల్లి కల్యాణ చక్రవర్తి స్పష్టం చేశారు. మంగళవారం కోటలోని సచివాలయాల భవనాలను ప్రారంభించేందుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనను విలేఖరులు కలిశారు. గూడూరు నియోజకవర్గంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారా అని ప్రశ్నించగా, ఆయన సమాధానమిస్తూ జగనన్న ఎక్కడి నుంచి అయినా పోటీ చేయాలని ఆదేశిస్తే అక్కడ నుంచి పోటీ చేస్తానని చెప్పారు. గూడూరు నియోజకవర్గంలో మూడు దశాబ్ధాలకు పైగా తన తండ్రి బల్లి దుర్గాప్రసాదరావు సేవలు అందించారని గుర్తు చేశారు.

## అన్నింటా వైకాపా దోపిడి ..ప్రశ్నిస్తే దాడులు

కోట,సెప్టెంబర్ 6 ప్రబాతవార్త

రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలపై పల్నాడు జిల్లాకు చెందిన దండా నాగేంద్రకుమార్ ఎన్జీటీలో పిర్యాదు చేశారని దీంతో రాష్ట్రంలోని 108 రేవుల్లో తవ్వకాలను నిలిపేయాలని ఎన్జీటీ ఆదేశించిందని తిరుపతి జిల్లా తెదేపా కార్యదర్శి తూపిలి రాధకృష్ణ రెడ్డి చెప్పారు. ఆయన బుదవారం కోటలో విలేకర్లుతో మాట్లాడుతూ దీంతో నాగేంద్రకుమార్ పై ప్రభుత్వం కక్ష సాధింపునకు దిగిందన్నారు.తెలంగాణ మద్యం సీసాలు ఉన్నాయని దొంగ కేసులు పెట్టిందన్నారు. నాలుగేళ్లలో కరెంటు, మధ్యం నిత్యావసరాలు పెట్రో ధరలు భారీగా పెంచి ప్రజలను జలగలా పీడిస్తున్నారని విమర్శించారు. ఆటో డ్రైవర్లుకు ఏటా రూ 10 వేలు ఇచ్చినట్లే ఇచ్చి పన్నుల ,డీజల్ రూపంలో ఏడాదికి ఒక్కొక్కరి నుంచి రూ 20 వేలు దోచుకుంటున్నారని పేర్కొన్నారు,మందు బాబులును తాకట్టు పెట్టి రూ 14 వేల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. ఈరోజుల్లో తోపుడు బండి వద్దా కూడా ఆన్‌లైన్ పేమెంట్ విధానం ఉంది కానీ ప్రభుత్వ మద్యం దుకాణల్లో మాత్రం డబ్బులు రూపంలోనే ఇవ్వాలన్నారు. ఈ సోమ్ముంతా ఎవరి జేబుల్లోకి వెళ్లు తోందోప్రజలు తెలుసున్నారు. నారా లోకేష్ యువగళం యాత్ర ప్రశాంతాగా జరుగుతుంటే వైకాపా గుండా లుదాడులు చేయడం ఏమిటిని ప్రశ్నించారు. కాని పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని ఆరోపించారు.

## అర్చక, పురోహితుల విద్యార్థులకు ఆర్థిక చేయూత

వాకాడు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయంలో శ్రీ సీతారామధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదిన్నాఇ పురస్కరించుకుని అర్చక, పురోహితుల కుటుంబాల లోని 20 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 5000 రూపాయిలు చొప్పున ఒక లక్ష రూపాయిలు ఆర్థిక చేయూతను వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర రెడ్డి, సంస్థ ప్రతినిధి దీవి అనంత బాబు వర్చువల్‌గా అందించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొడవలూరు దామోదరరెడ్డి మాట్లాడుతూ సమాజంలో హైందవ ధర్మాన్ని కాపాడడం కోసం కృషి చేస్తున్న ఉబయ తెలుగు రాష్ట్రాలలోని అర్చకులు, పురోహితుల కుటుంబాలలోని మేధోసంపత్తి కలిగిన 20 మంది విద్యార్థులకు రుక్మిణమ్మ దాతృత్వంతో లక్ష రూపాయిలు సహాయాన్ని అందించడం ముదావహమని, ఈ సందర్భంగా దాతలను, నిర్వాహకులను అభినందిస్తున్నామన్నారు. శ్రీరామసేన అధ్యక్షుడు కొడవలూరు హరీష్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసినందుకు దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలోనరేంద్ర రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శ్రీరామసేన కార్యదర్శి శివకుమార్, వంశీ, గురుప్రసాద్, రాజేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీగణపతి మహాకుంభాభిషేక మహోత్సవాలు

కోట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



కోట మండలం ఊనుగుంటపాలెం గ్రామంలో బుధ వారం శ్రీలక్ష్మి గణపతి ఆలయంలో శ్రీ మహాలక్ష్మి శిఖర ప్రతిష్ట మహాకుంభాభిషేక మహోత్సవాలు వైభవంగా జరిగాయి. గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మి గణపతి ఆలయంలో గణపతి పూజ, పుణ్యావచనం, అఖండ దీపారాధన, హోమాలు జరిగాయి. సంప్రోక్షణ, మహాకుంభాభిషేకం, ప్రాణప్రతిష్ఠ, కన్యా సుమంగళి, అగ్నిదర్శనం, మహా నైవేద్యం, మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామోత్సవం గ్రామ పురవీధుల్లో వైభవంగా కొనసాగింది. మంగళవాయిద్యాలు, బాణాసంచా వేడుకలతో విశేష పుష్పాలంకరణలతో శ్రీలక్ష్మి గణపతి స్వామివారి గ్రామోత్సవం కమనీయంగా కొనసాగింది.

## వైసీపీ సీనియర్ నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ

దొరవారిసత్రం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



దొరవారిసత్రం మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఈశ్వరవాక శ్రీనివాసులురెడ్డిని బుధవారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చెన్నైలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పరామర్శించారు. గత రెండురోజుల క్రితం శ్రీనివాసులురెడ్డి అనారోగ్యం పాలవడంతో చెన్నైలో చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, శ్రీచెంగాళమ్మ ఆలయ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి తదితరులు శ్రీనివాసులురెడ్డిని కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వీరితో పాటు జడ్పీటీసీ రమేష్ ఉన్నారు.

## వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్ణమి వేడుకలు

కోట,సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

కోట మండలంని తిన్నెలపూడి వేణుగాపాల కృష్ణామందిరంలో బుధవారం వైభవంగా శ్రీకృష్ణ అజన్మాష్ణమి వేడకలును నిర్వహించారు.ఆలయంలో ఉన్న వేణుగోపాల స్వామికి అర్చనలు, అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జన్మాష్ణమి, కృష్ణుడి లీలల గురించి స్వామి వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పైపులైన్లలో కలుషిత మంచినీరు



– బిఎస్ఎన్ఎల్ నిర్వాకం

పాలసముద్రం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:

స్వచ్ఛమైన నీటిని సేవించే పల్లె వాసులు గత ఐదు రోజులుగా గ్రామ పంచాయతీ సరఫరా చేసే మంచినీటి పైపుల్లో కలుషిత నీరు సేవిస్తూ వనదుర్గాపురం గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఏర్పాటు కోసం బలిజకండ్రిగ నుండి వనదుర్గాపురం వరకు రహదారి ప్రక్కన త్రవ్వకాలు చేపట్టి కేబుల్ వేయడంతో ఈ దుస్థితి ఏర్పడింది. సెల్ టవర్ ఏర్పాటు కోసం అనుమతి తీసుకొన్న బిఎస్ఎన్ఎల్ సంస్థ వనదుర్గాపురం-బలిజకండ్రిగ రహదారి ప్రక్కన జెసిబిని వినియోగించి ఆరు అడుగుల మేరకు గాడి త్రవ్వించింది. ఈ క్రమంలో గ్రామానికి పంచాయతీ సరఫరా చేస్తున్న మంచినీటి పైపులైన్లు దెబ్బతిన్నాయి. ఐదు రోజుల క్రితం కేబుల్ పనులు పూర్తి కావడంతో బిఎస్ఎన్ఎల్ సంస్థ త్రవ్విన గాడిని మట్టితో పూడ్చి వేసింది. అయితే పూడ్చిన మట్టి తాగునీటి పైపులైన్లలోకి వెళ్ళడంతో గత ఐదు రోజులుగా నీరు కలుషితంగా కొళాయిల్లో వస్తోంది. ఈ విషయంను అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ ఇప్పటి వరకు స్పందించని పరిస్థితి నెలకొంది. గ్రామంలో సరఫరా అయ్యే నీరు కలుషితం కావడంతో ప్రజలు రెండు కిలోమీటర్ల దూరం వెళ్ళి మంచినీరు తీసుకువచ్చే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా గ్రామ సర్పంచ్, కార్యదర్శులు ఈ విషయంపై దృష్టి కేంద్రీకరించి ప్రజలకు మంచినీరు సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

ఫోటో: 02సిటిఆర్06: బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఏర్పాటుకు త్రవ్విన గుంతల్లో నుండి లీక్ అవుతున్న

# కొత్త ఓట్ల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త
తిరుపతి నగరంలో ఎన్నికల ఓటర్ల జాబితాలో చేర్చేందుకు వచ్చిన కొత్త ఓట్ల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని తిరుపతి ఓటరు నమోదు అధికారి, తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి నియోజకవర్గంలో ఓటర్ల నమోదు కొరకు వచ్చిన దరఖాస్తులపై బూత్ లెవల్ అధికారులతో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కొత్త ఓట్ల నమోదు కోసం వచ్చిన దరఖాస్తుల్లోని అన్ని అంశాలను పరిశీలించాలని, 18 సంవత్సరాలు నిండిన వారిని మాత్రమే పరిశీలనలోకి తీసుకోవాలని, వయస్సుకు ధృవికరించే పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.



అదే విధంగా చనిపోయిన వారిని ఓటర్ల జాబితా నుండి తీసివేసేటప్పుడు, చనిపోయిన వ్యక్తి మృతిని నిర్ధారించుకునే ఆధారాలను పరిశీలించి రెపర్ చేయాలన్నారు. ఓటర్ల జాబితాలో

### కమిషనర్ హరిత

అవకతవకలు, పొరబాట్లు జరిగితే చట్టపరమైన చర్యలు అందరూ ఎదుర్కొనవల్సి వస్తుందన్నారు. ఓటర్ల జాబితాను సిద్ధం చేసేటప్పుడు పొరబాట్లకు తావు లేకుండా సిద్ధం చేయాలని తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నియోజకవర్గం ఓటర్ల నమోదు అదనపు అధికారులు డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణ, బిఎల్వోలు పాల్గొన్నారు.

## సుధీర్‌ను సత్కరించిన కమిటి:

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పట్టణంలోని చెంచులక్ష్మీ కాలనీ సమీపంలో వెలసిన కృష్ణమందిరంలో బుధవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కమిటి పిలుపు మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సంబరాలకు హాజరయ్యారు. ఆయనను కమిటి సభ్యులు ఘనస్వాగతం పలికారు. తరువాత స్వామికి పూజలు జరిపి తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు. ఆయనతో పాటు పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్ ఉన్నారు.

## తెలుగుదేశంపార్టీతోనే రాష్ట్రాభివృద్ది

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



పట్టణంలోని 19వ వార్డులో ఉన్న 46వ బూత్‌లో నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ ద్వారా ప్రజలతో మమేకమై ప్రజలకు సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత భవిష్యత్తులో సంక్షేమ పథకాల ద్వారా ఎంతో అభివృద్ది చెందుతూ వివరిస్తూ సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీకి సంబందించిన సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మరియు క్లస్టర్ నంబర్ 3 ఇన్‌ఛార్జి జి.విజయకుమార్, 46వ బూత్ ఇన్‌ఛార్జి గాదిపాకుల గోపినాధ్ మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఏపీ అభివృద్ధి చంద్రబాబుతోనే ముడిపడి ఉంది - గాలి భానుప్రకాష్

నగరి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:



ప్రజల సంక్షేమం, అభివృద్ధి టీడీపీ పాలనతోనే సాధ్యమని నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ తెలిపారు. నగరి మండలం వీకేఆర్ పురంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 కోట్ల ఆంధ్రుల బాబు షూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ హామీలుగా ఇస్తున్న పథకాలు మహిళ, రైతు, యువత, వెనుకబడిన తరగతుల సాధికారిత, బలోపేతంతో పాటు ఇతర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో పేదలను ధనికులుగా తీర్చిదిద్దడానికి తెలుగుదేశం ప్రకటించిన తొలి ఏజెండా అని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించేలా ఆర్థికంగా పేదలను సుసంపన్నులను చేసేలా అన్ని వర్గాలకు భరోసా కల్పిస్తూ ఆచరణాత్మకమైన పథకాలను తెలుగుదేశం పార్టీ ప్రకటించింది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే 18 ఏళ్లునిండిన స్త్రీకి ఆడ బిడ్డనిధి కింద నెలకురూ.1500లు తల్లికి వందనం పథకం కింద మీ ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేలు, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఉచిత బస్సుప్రయాణం పథకం ద్వారా మహిళలందరికి టికెట్ లేని ప్రయాణం కల్పిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రజానీకంలో దాదాపు సగభాగమైన బీసీల ఉన్నతికి, రాజకీయ, ఆర్థిక సాధికారతకు వారి ధన, మాన ప్రాణాలు రక్షణకు తెలుగుదేశం పునరంకిమవుతోంది. వారి అభివృద్ధికి గతంలో ఎంతో కృషి చేసిన టీడీపీ బీసీలకు జగన్‌చేసిన భారీ నష్టాన్ని చూసి చలించి అన్ని విధాల వెనుకబడిన తరగతులరక్షణ, ఉన్నతి కోసం చంద్రబాబు బీసీల రక్షణ చట్టం తీసుకొస్తామని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ శివకుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, మాజీ ఎంపీటీసీ హరిబాబు, వెంకటేష్ యాదవ్, గ్రామ కమిటీ ప్రెసిడెంట్ భూపతి, టీఎన్‌టీయూసీ సెక్రటరీ బాలాజీ, చంద్ర, మణిగండన్, బాల సురేష్, పరంధామనాయుడులు పాల్గొన్నారు.

## విజేత పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త




విజేత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నారులు అందరు కూడా కృష్ణుడు, గోపిక, వేషధారణలతో అలరించారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ కాయంసుబ్బరామిరెడ్డి శ్రీకృష్ణవృత్తాంతం గురించి విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు, కృష్ణుడు గోపికల నృత్యప్రదర్శనలను నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపల్ రామ్ ఉమాసింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కార్మికుల శ్రేయస్సే ఎంప్లాయిస్ యూనియన్ లక్ష్యం

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



ఆర్టీసి కార్మికుల శ్రేయస్సు ఎంప్లాయిస్ యూనియన్ ప్రధమ కర్తవ్యం ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరుతారకశ్రీనివాసులు అన్నారు. బుధవారాం నిర్వహించిన ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకుని కార్మికులకు ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై చర్చించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా అంజూరుతారకశ్రీనివాసులు మాట్లాడుతూ కార్మికులకు ఎదురైనా పరిష్కరించేందుకు రాజీలేని పోరాటం చేస్తామన్నారు. సమావేశంలో రీజనల్ కార్యదర్శి టి.సత్యనారాయణ, జోనల్ సంయుక్త కార్యదర్శి మనోజ్‌కుమార్, రీజనల్ నాయకులు కెసి.రెడ్డి, నరసింహులు, సిసిఎస్ గెలిగేట్ మాధవాచారి డిపో కార్యదర్శి పిఎస్.కుమార్, వర్కింగ్ అధ్యక్షులు పురుషోత్తమాచారి, గ్యారేజీ కార్యదర్శి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

చంద్రగిరి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:



స్థానిక కొత్తపేట కృష్ణమందిరంలో బుధవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయంలో ఉదయం స్వామి వారికి అభిషేకం, విశేష అలంకరణ గావించారు. తదుపరి ఆలయంలో గోపూజ నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపకాంతులతో ముస్తాబు చేశారు. భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళు, తీర్థ, అన్నప్రసాదాలను పంపిణీ చేశారు.

## అంబేడ్కర్ విగ్రహ స్థాపనకు అడ్డుపడుతున్న వారిపై

అట్రాసిటీ కేసు నమోదుచేయాలి

నగరి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:
చిత్తూరు జిల్లా గంగాధరం మండలం, ఎట్టేరి గ్రామ పంచాయతీలో భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ స్థాపనకు అడ్డుపడుతున్న అగ్రకులస్తుల మీద ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి డి.గోవిందస్వామి డిమాండ్ చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ జాబిలి మీద చంద్రయాన్‌తో అధ్యనం చేసే స్థాయికి ఎదిగిన కూడా ఇంకా కూడా భారతదేశంలో కుల వివక్ష కొనసాగడం దారుణమని, చిత్తూరు జిల్లాలో అది కూడా ఎస్సీ రిజర్వేషన్ నియోజకవర్గంలో సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ప్రాతినిధ్యం ఇస్తున్నటువంటి గంగాధరనెల్లూరు నియోజకవర్గం, గంగాధర నెల్లూరు మండలం ఎట్టేరి గ్రామ పంచాయతీలో దేశానికి రాజ్యాంగాన్ని రచించినటువంటి ప్రపంచ మేధావి డా. అంబేడ్కర్ విగ్రహాన్నినెలకొల్పడానికి అక్కడున్నటువంటి అగ్ర కులస్తులు అడ్డుపడడం, విగ్రహాన్ని నెలకొల్పడానికి ప్రయత్నిస్తున్న దళిత నాయకులు మీద బెదిరింపులకు పాల్పడడం దారుణమని, ఈ విషయంపై వెంటనే జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి, ఐపీఎస్ జోక్యం చేసుకుని విగ్రహ స్థాపనకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## శ్రీకృష్ణ ఆలయంలో వైభవంగా కృష్ణాష్టమి పూజలు

నగరి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:



మండలంలోని వీకేఆర్‌పురం గ్రామంలోని రాధారుక్మిణీసమేత శ్రీకృష్ణ ఆలయంలో కృష్ణాష్టమి పూజలు వైభవంగా జరిగాయి. ఆలయాన్ని పుష్పాలతో అలంకరించి, స్వాములకు పట్టు వస్త్రాలు, పూలదండలతో నేత్రపర్వంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. రాత్రి స్వాములను గ్రామ వీధుల్లో ఊరేగించగా భక్తులు దర్శించుకుని కర్పూర హారతులు ఇచ్చారు.

## చెరకు రైతులకు తీపి కబురు

నగరి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:
నగరి, పిచ్చాటూరు పరిసర ప్రాంతాల్లోని చెరకు రైతుల అభ్యర్థనను దృష్టిలో ఉంచుకుని వారికి నెలవాయి ఎస్ఎన్‌జే షుగర్స్ అండ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ క్రషింగ్‌కు 2023-24 ఏడాదికి గాను అనుమతిని ఇస్తున్నట్టు కంపెనీ ఏజీఎం వరదరాజన్ బుధవారం ఒక ప్రకటనలోతెలిపారు. చెరకు పంటనురైతు వారిగా అగ్రిమెంట్ చేయించుకుని ఒక క్రమ పద్ధతిలో క్రషింగ్‌కు తీసుకొనుటకు కంపెనీ యాజమాన్యం నిర్ణయించిందన్నారు. నగరి, పిచ్చాటూరు ప్రాంతంలోని చెరకు పరిశ్రమ మూతబడిన కారణంగా తిరిగి ప్రారంభించే వరకు ఆ ప్రాంత చెరకు రైతులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకూడదని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.రానున్న సంవత్సరాల్లో వారి యొక్క చెరకును అగ్రిమెంట్లుచేసుకుని జోన్ రైతులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. నగరి, పిచ్చాటూరు ప్రాంతాల్లోని చెరకు రైతులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎస్‌బీఆర్‌పురం మాజీ సర్పంచ్ వర్మరాజు మృతి



వడమాలపేట, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:
వడమాలపేట మండలం శ్రీ బొమ్మరాజపురం పంచాయతీ మాజీ సర్పంచ్, ప్రజా నాయకుడు సుదర్శనవర్మరాజు(82) అనారోగ్యంతో బుధవారం సాయంత్రం మృతి చెందాడు. దళితులకు ఎప్పుడు అండగా ఉంటూ మంచి పేరు తెచ్చుకున్నారు. రాజకీయాల్లోకి ప్రవేశించి సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పుత్తూరు సూపర్‌బజారు ఛైర్మన్‌గా, కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందారు. వర్మరాజు మృతికి అన్ని పార్టీల నాయకులు సంతాపం తెలిపారు.

## వీరాపురంలో సిపాయి భరోసా

ఏర్పేడు,(శ్రీకాళహస్తి రూరల్),సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



మండలంలోని పాత వీరా పురం గ్రామంలో ఓ కుటుం బానికిరష్అధినేత, ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం సిపాయి భరోసా కింద నిత్యావసర సరకులను అందజేసారు. ఆరునెలలుగా డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని వన్నెకుల క్షత్రియుల కుటుంబాల్లో ఎక్కడైనా అవాంతరం,అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటే మేమున్నామని ఆదుకుంటున్నారు.ఈ నేపథ్యంలో పాతవీరాపురం గ్రామంలో మునెమ్మ ఆకాల మరణం చెందారు.ఆమె కుంటుంబానికి ఎంతో చేదోడు వాదోడుగా ఉండే వారు.ఆ కుటుంబాన్ని డాక్టర్ పరామర్శించారు. తన వంతు సహాయంగా ఆమె కుమారుడు కాళహస్తి సుబ్రమణ్యంకు 40 రకాల నిత్యావసర సరకుల్ని అందించి ఆదుకున్నారు.ఈ కార్యక్రమాల్లో డాక్టర్ బాబు,సర్పంచ్ కాళహస్తి మునిరత్నం, మునిబత్తిరెడ్డి, కొంగర దాము, మునిరత్నం, సుబ్బమ్మ, తులసి తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విప్లవం సాధించే దిశగా ముందుకు సాగాలి:

ఏర్పేడు(శ్రీకాళహస్తిరూరల్),సెప్టెంబర్ 6 ప్రభాతవార్త
సమాజంలో సాంకేతిక విప్లవం సాధించే దిశగా ముందుకు సాగాలని బుధవారం జరిగిన సెమినార్‌లో వక్తలు పిలుపు నిచ్చారు.ఏర్పేడులోని తిరుపతి ఐఐటిలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం సారథ్యంలో తిరుపతి ఐఐటి,నేషనల్ డిజైనర్స్ మరియు రిసెర్చ్ ఫోరం సంయుక్తంగా అంతర్జాతీయ సదస్సును ప్రారంభించారు.ఈ సభకు డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. 29వ జాతీయ సదస్సును పుణ్యక్షేత్రమైన తిరుపతిలో ఏర్పాటు చేయటం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమాలకు డైరెక్టర్ సత్యనారాయణతో పాటు కాన్ఫరెన్స్ ఛైర్మెన్ డాక్టర్ ఎం. రవిశంకర్, గౌరవ అతిధి డాక్టర్ యు.కుమాచి ముదలి, ప్రొఫేసర్లు టి.యస్ శ్రీవాత్సవ్,పిఎఫ్ఎం వ్యవస్థాపకులు డాక్టర్ పి.రఘోత్తమరావు,ఎన్‌డిఆర్ఎఫ్ ఛైర్మెన్



రావ్,కాన్ఫరెన్సు కన్వీనర్ డాక్టర్ అజయ్‌కుమార్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ సీతారామ్‌లు,బెంగుళూరుకు చెందినచీఫ్ సిమిలాక్ డిఆర్‌డిఓ ఇండియా చీఫ్ ఎపివియస్ ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సాంకేతిక రంగంలో చోటు చేసుకుంటున్న మార్పుల దృష్ట్యా సాంకేతికతను సామాన్యునికి కూడా అందజేయటానికి కృషి చేస్తున్నట్లు వివరించారు.ఈ సమావేశం

### ఐఐటిలో మూడు రోజుల శిబిరంలో వక్తలు

కండక్టర్ మిషన్ మెటిరియల్స్ తయారి సాంకేతిక సెషన్‌లు నిర్వహించబడతాయని వివరించారు.భారత దేశం మరియు విదేశాల నుంచి మూడు రోజుల సదస్సులో 350 మంది ప్రతినిధులతో 20 పరిశ్రమలు, వాటికి సంబందించి స్టాల్స్ రూపొందించినట్లు వివరించారు.ప్లీనరి చర్చలతో పాటు కాన్ఫరెన్సులు,సమాంతర సెషన్‌లు ఇండస్ట్రీ ఆకాడమిల ఇంటరాక్షన్స్, అవార్డు వేడుక మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. ప్రతి సెమినార్ తరువాత చర్చకు తగినంత సమయం కేటాయించినట్లు వివరించారు.ఈనెల 8వరకు ఈ సెమినార్లు నిర్వహిస్తామన్నారు. 7వ తేది ప్రొఫేసర్ డాక్టర్ ఆర్‌కే.రే సింపోజియంను నిర్వహిస్తుందని తెలిపారు.

# తిరుపతి డివిజన్

## సంచార జాతులు ఆర్థిక అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేసిన

కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు
సంచార జాతుల అభివృద్ధి మండలి రాష్ట్ర అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు అనరెడ్డి వెంకటేశ్వర్లు, రాపూరు దోలాకృష్ణ

తిరుపతి (క్రీడ), సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



సంచార జాతుల ఆర్థిక అభివృద్ధి కోసం అభివృద్ధి కోసం, వారి సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం సంచార జాతుల ఆర్థిక అభివృద్ధి బోర్డును, పాలక మండలిని ఏర్పాటు చేసినందుకు కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి, ప్రధాని నరేంద్ర మోడికి అఖిల భారత సంచార జాతుల అభివృద్ధి మండలి రాష్ట్ర అధ్యక్షులు అనపరెడ్డి వెంకటేశ్వర్లు, జాతీయ కార్యవర్గ సభ్యులు రాపూరు దోలాకృష్ణ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే ఈ యొక్క బోర్డు కార్యవరణ ప్రారంభించి సీడ్ సంక్షేమ పథకాల ద్వారా సంచార జాతులకు ఆర్థిక తోడ్పాటు, సహకారం అందుతున్నందుకు యావత్ ఆంధ్రప్రదేశ్ సంచార జాతుల ప్రజల తమ సంతోషం తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా ఇప్పటికి ఈ సంచార జాతులను పట్టించుకున్న ప్రభుత్వాలు లేవని, మొట్ట మొదటి సారిగా నరేంద్ర మోది ప్రభుత్వం మా సంచార జాతులను గుర్తించి, మా అభివృద్ధి కోసం సంక్షేమ బోర్డును, పాలక మండలిని ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ చరిత్రలో సంచార జాతుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సానాల గంగాధరం, తిరుపతి జిల్లా గౌరవాధ్యక్షులు పగడాల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బూరగ ఓంకార్, మహిళా సహాయ కార్యదర్శి ఆకుల సుమతి, సహాయ కార్యదర్శి పవన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 9న బాల బాలికలకు పుట్ బాల్ సెలక్షన్స్

తిరుపతి (క్రీడ), సెప్టెంబర్ 6, ప్రభాతవార్త
జిల్లా పుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేది శనివారం ఉదయం 9 గంటలకు తుమ్మలగుంట, తుడా మైదానంలో జూనియర్ బాల, బాలికలకు సెలెక్షన్స్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా పుట్ బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి. సుధాకర్ తెలిపారు. ఈ టీమ్స్ రాష్ట్ర స్థాయిలో జరిగే అండర్ జిల్లాల పోటీలలో పాల్గొనవల్సి ఉంటుందన్నారు. ఈ పోటీలలో పాల్గొను బాలురు 1.1.2008 నుంచి 31.12.2009, బాలికలు 1.1.2007 నుంచి 31.12.2009లోపున జన్మించిన వారై ఉండాలన్నారు.

## యువగళం వాలంటీర్లపై అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

తెలుగు యువత పార్లమెంటు అధ్యక్షుడు చింతల కృష్ణయాదవ్
తిరుపతి (మహిళావర్సిటీ), సెప్టెంబర్ 6, ప్రభాతవార్త




యువగలం వాలంటీర్లపైన అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని తెలుగు యువత పార్లమెంటు అధ్యక్షుడు చింతల కృష్ణ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న భీమవరంలో జరిగిన పాదయాత్రలో వైసిపి గుండాలు రాళ్ల దాడిలో గాయపడిన తెలుగు యువత నాయకులు పై అక్రమ కేసులు బనాయించి అక్రమ అరెస్టులను చేసారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర నాయకులు ఆర్‌పి శ్రీనివాసులు, మధుబాబు, తిరుపతి తెలుగు యువత అధ్యక్షుడు కరణం సందీప్, పార్లమెంట్ తెలుగు యువత నాయకులు బాబి, తిరుపతి తెలుగు యువత నాయకులు, రఫీ, లోకేష్ గోపి, తెలుగుదేశం పార్టీ నాయకులు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాయిస్ ఆఫ్ బిలీవ్‌గా షారుక్ ఖాన్

తిరుపతి(విద్య) సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:
థమ్స్ అప్,కోకోకోలా కంపెనీ క్రికెట్ వరల్డ్ కప్ సందర్భంగా రూపొందించిన థమ్స్ అప్ ఉఠా,ఇండియా మచా అనే ప్రచారానికి వాయిస్ ఆఫ్ బిలీవ్‌గా ప్రముఖ బాలీవుడ్ హీరో షారుక్ ఖాన్‌ను ఎంపిక చేసినట్లు ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఆర్నాబ్ రాయ్ తెలిపారు.బుధవారం స్థానిక ఓ ప్రైవేట్ హోటల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ క్రికెట్ కప్ అనుబంధం అధ్యాయాన్ని ఆవిష్కరించేందుకు ఆయనతో పాటు క్రికెట్ దిగ్గజాలు ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ,రవీంద్ర జడేజా,జస్ప్రిట్ బూమ్రా,మహ్మద్ సిరాజ్‌లు అభిమానులను ప్రేరిపిస్తారన్నారు.మేకింగ్ ఇండియా బిలీవ్ ఇన్ టీమ్ ఇండియా ప్రచారం ప్రత్యేక కథనంతో ఉంటుందన్నారు.క్రికెట్ ప్రపంచ కప్‌తో థమ్స్ అప్ భాగస్వామ్యం అభిమానులను బలోపేతం చేయడం,వారి అభిప్రాయాలను తెలియచేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.ఈ కార్యక్రమంలో సుఖేష్‌నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## కామర్స్ విభాగంలో పీహెచ్‌డీ డిగ్రీ ప్రధానం

పుత్తూరురూరల్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:




పుత్తూరు పట్టణం శ్రీ విద్యా డిగ్రీ కళాశాలలోని కామర్స్ విభాగ అధిపతి బి.ఎం.హరిహరన్‌కి అన్నామలై యూనివర్సిటీ వాణిజ్య శాస్త్ర విభాగంలో పీహెచ్‌డీ డిగ్రీ ప్రధానం చేసిందని ఆయన తెలిపారు. ఆయనకు తిరుమల తిరుపతి దేవస్థానం అందిస్తున్న సేవలపై భక్తుల మనోభావాలు సంతృప్తి అనే అంశంపై అన్నామలై యూనివర్సిటీ అధ్యాపకులు డా. టి.కె.సెంథిల్‌కుమార్, ఎస్వీ యూనివర్సిటీ అనుబంధ నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ అధ్యాపకుడు డా. డి.భాస్కర్, వీరివురి సంయుక్త పర్యవేక్షణలో జరిగిన పరిశోధనలకు గాను పీహెచ్‌డీ డిగ్రీ అవార్డు ప్రదానం చేశారు. అలాగే శ్రీ విద్యా డిగ్రీ కళాశాల ఛైర్మన్ గుంటి ఉమామహేశ్వర్ అన్నామలై యూనివర్సిటీ, డైరెక్టరేట్ ఆఫ్ అకాడమిక్ రీసెర్చ్ భౌతిక శాస్త్ర విభాగంలో పీహెచ్‌డీ డిగ్రీ ప్రదానం చేయడం జరిగిందని వారు తెలిపారు. అన్నామలై యూనివర్సిటీ భౌతికశాస్త్రం ప్రొఫెసర్ వి.రామస్వామి, ఎస్వీ యూనివర్సిటీ భౌతిక శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డా. దేవప్రసాద్‌రాజు వీరివురి సంయుక్త పర్యవేక్షనలో నియోడైమియం, యూరోపియం అయాన్స్ దోపెడ్ ఫ్లోరోబోరేట్ అండ్ నియోడైమియం, యూటర్బియ్యం, దోపెడ్ సిలికేట్ గ్లాసెస్ ఫర్ లేజర్ డిస్ప్లే, డివైజస్ అప్లికేషన్స్ అనే అంశంపై జరిపిన పరిశోధనలకు గాను ఈ పీహెచ్‌డీ అవార్డు అందుకున్నారని ఆయన తెలిపారు.

## వైభవంగా శ్రీకృష్ణ జయంతి వేడుకలు



పుత్తూరురూరల్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:
పుత్తూరు పట్టణం మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో శ్రీకృష్ణ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత, శ్రీసదాశివేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న గీతా మందిరంలో శ్రీకృష్ణ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేశారు. అలాగే ఆలయ ఆవరణలో అఖండ గీతాపారాయణం, రాత్రి 8 గంటల వరకు సర్వదర్శనం, సాయంత్రం భజన కార్యక్రమాలు ఉయ్యాల సేవ కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని పిళ్లారిపట్టు గ్రామంలో వెలసిన శ్రీకృష్ణ మందిరంలో ఉదయం పాలాభిషేకం ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజలు చేశారు. భజన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు కూడా చేపట్టారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు.

## సీనియర్ పాత్రికేయుడు నాదముని యాదవ్ గుండెపోటుతో మృతి



చంద్రగిరి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:
సీనియర్ పాత్రికేయుడు పనపాకంకు చెందిన ఆవుల నాదముని యాదవ్ బుధవారం తెల్లవారు జామున గుండె పోటుకు గురై తుదిశ్వాస విడిచారు. అందరితో కలుపుగోలుగా వుండే ఆయన గుండెపోటుకు గురైన ఘటన మీడియా మిత్రులను ఆవేదనకు గురిచేసింది. ఆయన బుధవారం రాత్రి 11 గంటల సమయంలో తీవ్రమైన దగ్గుతో శ్వాస తీసుకోవడానికి తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటుండగా చంద్రగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక వైద్య చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తుండగా తీవ్రమైన బుధవారం వేకువజామున గుండె పోటుకు గురై తుది శ్వాస విడిచారు. దీంతో సమాచారం అందుకున్న చంద్రగిరి మీడియా బృందం పనపాకం చేరుకుని ఆయన భౌతిక కాయంపై పూలమాలలువేసి నివాళలర్పించారు.

### నాదముని యాదవ్ కుటుంబానికి తుడా ఛైర్మన్ రూ.లక్ష సాయం

సీనియర్ జర్నలిస్ట్ ఆవుల నాదముని యాదవ్ మృతి పట్ల తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఇక్కడికి చేరుకుని నాదముని భౌతిక కాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. నాదముని కుటుంబానికి తక్షణ సాయంగా రూ.1 లక్ష రూపాయలు అందించి, మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని అన్నారు. సమాచారం తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పులివర్తి నాని ఇక్కడికి చేరుకుని నాదముని భౌతిక కాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేటర్ల సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడండి

**-రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌కు ఎండియు ఆపరేటర్ల సంఘం వినతి**

తిరుపతి(విద్య) సెప్టెంబర్ 6 ప్రభాతవార్త: ఇంటింటికీ రేషన్ పంపిణీ చేస్తున్న మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్(ఎండియు) ఆపరేటర్లు అనేక రకాలుగా సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరతిగతిన పరిష్కరమయ్యేలా చూడాలని ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్‌రెడ్డికి ఎండియు ఆపరేటర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుడిచేటి కిషోర్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా ఫుడ్ కమిషనర్ నగరానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎండియు ఆపరేటర్లు శ్రీనివాసులు, జేమ్స్, చిన్నారెడ్డి, చిన్నబ్బ, తనీష్, పురుషోత్తం, వెంకయ్యలతో కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పని ఒత్తిడి తట్టుకోలేక ఎండియు ఆపరేటర్లు అనారోగ్యం బారిన పడుతూ కొందరు, ఆత్మహత్యలు చేసుకుని కొందరు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రెండు సార్లు వేలిముద్రల వలన, అలాగే హెల్పర్ల సమస్యతో ఆపరేటర్లు విలవిలలాడుతున్నా..15 వందల నుండి 2 వేల కుటుంబాలకు సేవ చేస్తున్న ఎండియు ఆపరేటర్ల కుటుంబాలు రోడ్డు మీద పడ్డాయని వాపోయారు. కరోనా సమయంలో ప్రజలకు సేవ చేస్తూ మృత్యువాత పడిన 62 కుటుంబాలకు ఇంతవరకు ప్రమాద బీమా అందలేదన్నారు. నిన్న మొన్న వచ్చిన సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు 10 లక్షల బీమా ప్రకటించిన ప్రభుత్వం. ఎండియులకు కూడా అదే విధంగా వర్తింపచేయా లన్నారు. తాము ఇంటింటికీ రేషన్ పంపిణీ చేస్తున్న సమయంలో మే, జూన్ నెలలకు సంబంధించి ప్రతి కార్డుదారుని వద్ద రెండుసార్లు వేలి ముద్రలు తీసుకోవడం, రెండు సార్లు తూకం వేయడం వల్ల, అలాగే సర్వర్లు మొరాయించినా గత 30 నెలలుగా నిత్యవసర సరుకులను ఇంటింటికీ అందించిన ఎండియులపై ప్రభుత్వానికి మంచి అభిప్రాయం ఏర్పడిందన్నారు. అయితే జూలై, ఆగస్టు నెలలకు సంబంధించి అదే సమస్యలు తలెత్తడంతో రేషన్ పంపిణీ ఆలస్యం కావడంతో చాలా మంది కార్డుదారులకు రేషన్ సరుకులను అందించలేకపోయామన్నారు. దీంతో ఎండియులు, హెల్పర్లపై ప్రజలు దాడులకు దిగుతూ నానా దుర్భాషలాడు తున్నారని బాధపడ్డారు. హెల్పర్లకు ఇచ్చే జీతం కాకుండా అధనంగా 7వేల నుండి 9 వేల వరకు ఇస్తున్నామన్నారు. రెండు వేలి ముద్రలు, హెల్పర్ల సమస్య కారణంగా పంపిణీ 20వ తేదీ అయినా పూర్తి కావడంలేదన్నారు. హెల్పర్లు అధనంగా 7 వేల రూ॥ల కూలీ అడుగుతున్నారు. ఈ భారం భరించే స్థితిలో ఎండియు ఆపరేటర్లు లేరని అన్నారు. జగనన్న గోరుముద్ద, అంగన్వాడీ కేంద్రాలకు రేషన్ బండ్ల ద్వారా సరుకులు పంపిణీ చేస్తున్నందుకు బస్తాకు 10 రూ॥లు ఇస్తున్నారు. అది ఏమాత్రం పెట్రోల్ ఖర్చులకు కూడా సరిపోవడం లేదన్నారు. అలాకాక డీలర్లకు ఇచ్చే విధంగా కేజీకి 1రూ॥ వంతున చెల్లించాలన్నారు. పెరిగిన పెట్రోల్, నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా తమకు జీతాలు పెంచాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, 2021 నుండి పెండింగ్‌లో ఉన్న జీతాలు తక్షణం విడుదల చేయాలన్నారు. ఆఖరుగా ఆయన మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన కార్యకర్తలకు ఎండియు వాహనాలను అందించారు. అయితే ఈ వ్యవస్థలో ఎన్నో ఆటంకాలు, అవరోధాలు ఎదురైనా సిఎం జగన్ ఆశయాల కోసం ప్రతి నిత్యం కృషి చేస్తున్న ఎండియు ఆపరేటర్లను ఆదుకోవాలని ఫుడ్ కమిషన్ చైర్మన్‌ను కోరారు.



వినతిపత్రం అందచేస్తున్న ఎండియు ఆపరేటర్ల సంఘం నాయకులు

## 16న కాణిపాకంలో ధర్మప్రచార వైభవోత్సవ సభ



కాణిపాకం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త: రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ, కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 16న ధర్మప్రచార వైభవోత్సవ సభ నిర్వహించనున్న ట్లు ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు తెలిపారు. ధర్మప్రచార మాసోత్స వాలల్లో భాగంగా ఈనెల 16 నుండి అక్టోబర్ 10 వరకు కాణిపాకం దేవస్థానం ప్రచార రథం ద్వారా జిల్లాలోని మారుమూల గ్రామాలు, వెనుకబడిన ప్రాంతాల్లో ధర్మ ప్రచారాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్య క్రమాన్ని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్‌కె. రోజా, చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 16న ఉదయం 10 గంటలకు మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. అలాగే ఉదయం 11.30 గంటలకు చిత్తూరు పార్లమెంట్ సభ్యులు రెడ్డెప్ప, స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్. బాబుల చేతుల మీదుగా ప్రచారరథంను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమం ఏర్పాట్లుపై ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు బుధవారం స్థానిక ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో ఆలయ అధికారులు, అర్చకులతో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు, ఉభయదారులు, స్థానిన గ్రామస్థులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓలు కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్లు రంగస్వామి, కోదండపాణి తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్థంభంకు రాగిరేకుల అమర్చే పనులు ప్రారంభం



కాణిపాకం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాకస్వామివారి దేవస్థానం ప్రధాన ఆలయంలో ధ్వజస్థంభంకు రాగిరేకులు అమర్చే పనులను బుధవారం ప్రారంభించారు. దాతల సహకారంతో ప్రధాన ఆలయంలో నూతన బంగారు ధ్వజ స్థంభాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే చింతూరు పారెస్ట్ నుండి ప్రత్యేకంగా తెప్పించిన టేకు కొయ్యతో ధ్వజస్థంభాన్ని ఏర్పాటు చేసి కుంభాభిషేకం నిర్వహించారు. అలాగే బంగారు రేకులు తొడిగే పనులను గత కొద్ది రోజుల క్రితం ప్రారంభించారు. ఇందులో భాగంగా ముందుగా ధ్వజసంభానికి రాగిరేకులను అమర్చుతున్నారు. ఈపనులను ఇంజనీరింగ్ అధికారులు బుధవారం ప్రారంభించారు. ధ్వజస్థంభానికి పూజలు నిర్వహించిన అనంతరం రాగిరేకులు అమర్చే పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశు, ఈఈ వెంకట నారాయణ, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గురువులను అవమానించిన మంత్రి సురేష్ క్షమాపణ చెప్పాలి

**-బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి డిమాండ్**



తిరుపతి(విద్య) సెప్టెంబర్ 6 ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని అత్యంత గౌరవంగా జరుపుకుంటున్న శుభ సందర్భంలో..మాజీ విద్యాశాఖ, ప్రస్తుత మున్సిపల్ శాఖా మంత్రి ఆదిమూలం సురేష్ గురువులకన్నా గూగుల్ గొప్పదని వాఖ్యానించి గురువలపై ఉన్న గౌరవాన్ని కించపరిచేలా మాట్లాడటాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తోందని, తక్షణం ఆయన గురువులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు జి. భానుప్రాష్‌రెడ్డి, సామంచి శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక కపిలతీర్థం సమీపంలోని వాల్మీకి మహర్షి ఆలయం ముందు మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుబ్రహ్మ గురుర్విష్ణుః-గురుర్దేవో మహేశ్వరః గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురవే నమః అంటూ తల్లిదండ్రులకన్నా, విద్య నేర్పే గురువే గొప్పని మన సనాతన హిందూ ధర్మం చెబుతోంది. ఆదిమూలం సురేష్ కూడా తన విద్యాభ్యాసంలో అనేక మంది గురువుల దగ్గర పాఠాలు నేర్చుకునే ఈరోజు ఉన్నత శిఖరానికి ఎదిగిన విషయం మరచి, గురువులను కించపరిచేలా మాట్లాడటం సమంజసం కాదన్నారు. అధికార గర్వంతో, మంత్రిననే అహంకారంతో ఈ విధంగా గురువుల పట్ల వివాదాస్పద వాఖ్యలు చేయడం మంచిది కాదని, తక్షణం గురువులకు మంత్రి సురేష్ బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునిసుబ్రహ్మణ్యం, అజయ్‌కుమార్, పొనగంటి భాస్కర్, డా॥శ్రీహరి, మురళి, ఆనందరెడ్డి, సుబ్బు యాదవ్, జనార్ధన్, నవీన్ పాల్గొన్నారు.

## పద్మాలయ చెరువులో ఆక్రమణల తొలగింపు

**-వార్తకు స్పందన**



తొట్టంబేడు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి-చెన్నై ప్రధాన రహదారి పక్కనే తొట్టంబేడు పంచాయతీ పరిధిలో సర్వే నంబర్ 12లో 20.77 ఎకరాలు విస్తీర్ణంలో పద్మాలయ చెరువు ఉంది. ఇది పట్టణానికి సమీపంలో ఉండడంతో ఇక్కడ భూముల విలువ కోట్లు విలువచేస్తుంది. ఈ చెరువు పక్కనే డంపింగ్ యార్డు స్థలంలో శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ కార్యాలయం నిర్మిస్తామని స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూధన్‌రెడ్డి ఇటీవల ప్రకటించారు. ఇక్కడ ఆర్డీవో కార్యాలయం నిర్మిస్తే భూములు విలువ మరింత పెరిగిపోతుంది. ఇంతటి విలువైన పద్మాలయ చెరువు భూమిని అక్రమార్కులు యధేచ్ఛగా ఆక్రమిస్తున్నారు. ఇప్పటికే కొందరు పద్మాలయ చెరువును ఆక్రమించి ప్రహరీకూడా నిర్మించారు. 20.77ఎకరాలు ఉండాల్సిన చెరువు ప్రస్తుతం 10 ఎకరాలు మాత్రమే ఉంది. ఆక్రమణలకు అడ్డుకోవడానికి యత్నించే అధికారులపై రాజకీయ ఒత్తిళ్ళు పరిపాటిగా మారింది. అయినా లెక్కచేయ కుండా 0.45 సెంట్లు ఆక్రమణలకు గురవడంతో గుర్తించిన తహశీల్దార్ సుధీర్‌రెడ్డి మంగళవారం ఆక్రమణలను జెసిబిలతో తొలగించారు. దీని ఎదురుగా ఉన్న ప్లాట్లు కూడా ఆక్రమణలే అని తెలిపారు. ఎక్కడ అక్రమణలు జరిగినా తన దృష్టికి వస్తే వెంటనే స్పందిస్తున్నారు. మంగళవారం తహశీల్దార్ యర్రంరెడ్డి సుధీర్‌రెడ్డి, సచివాలయ సర్వేయర్ రాఘవ, విఆర్ఓ మునికుమారిలు సారధ్యంలో ఆక్రమణలను తొలగించారు. ప్రభుత్వ భూములను సంరక్షిస్తాన్నారు.

## కన్నులపండువగా శ్రీష్ణుడికి పుష్పయాగం

**-పురవీధుల్లో శ్రీకృష్ణుని దర్శనం**



శ్రీకాళహస్తి, ఆగస్టు 19 ప్రభాతవార్త : శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని శ్రీష్ణునికి వేదమంత్రోర్చరణలతో పుష్పయాగాన్ని కన్నులపండువగా నిర్వహించారు. పట్టణానికి సమీపంలోని చెంచులక్ష్మికాలనీలో అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీకృష్ణాలయంలో అష్టమి పూజలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం విశిష్ట పర్వదినమైన శ్రీకృష్ణజ న్మష్టమిని పురస్కరించుకొని శ్రీకృష్ణునికి అత్యంత ప్రీతమైన పుష్పాలతో పుష్పయాగాన్ని శాస్త్రోక్తంగా చేపట్టారు. ఉభయదాతలు సి.చెంచురత్నంయాదవ్ కుటుంబం స్వామివారి పుష్పయాగానికి 100కిలోల పూలను సమర్పించారు. అర్చకులు ఆధ్వర్యంలో మంగళవాయిద్యాల నడుమ వేదమంత్రోర్చరణలతో శ్రీకృష్ణున్ని అర్తిస్తూ పుష్పయాగాన్ని కన్నులపండువగా నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలను స్వామి అర్చనకు వినియోగించారు. చివరగా తులసీదళంతో స్వామివారిని అర్జించి పుష్పయగాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. తదనంతరం స్వామివారికి దూప, దీప నైవేద్యాలను శాస్త్రోక్తంగా సమర్పించారు. చివరగా స్వామివారికి విశిష్టమైన పుర్ణాహరతులను వేదమంత్రోర్చరణలతో సమర్పించారు. పట్టణ నలుమూలల నుండి భక్తజనాలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి పుష్పయాగంలో పాల్గొన్నారు. ఉదయం స్థానిక ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి, బియ్యపు పవిత్రారెడ్డి, తెదేపా ఇన్‌ఛార్జి బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, సిఐ అంజూయాదవ్‌లు విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి గ్రామోత్సవాన్ని పురవీధుల్లో అంగరంగవైభంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం నాయకులు సి.చెంచురత్నంయాదవ్, విక్రమ్ విద్యాసంస్థల, గౌరవాధ్యక్షులు డైరెక్టర్ డాక్టర్. చంద్రశేఖర్, కార్యవర్గసభ్యులు దశరదయ్య, మణి, రమణయ్య, వెంకయ్య, చలం, లక్ష్మయ్య, డాక్టర్ చంద్ర, జయరామయ్య, కృష్ణ, దృష్యంత్, రామచంద్రయ్య, ఇర్ల లోకేష్‌యాదవ్, కె.చంద్రశేఖర్, చంద్రయ్య, చిర్రి.నాగేశ్వరరావు, గోపాల్‌యాదవ్, రామకృష్ణయాదవ్, లోకేష్‌యాదవ్, దశరథయ్య, రమణయ్య, వెంకటాచలం, గురుస్వామి, మునిరాజ, మణి, కృష్ణలతో పాటు పలువురు యాదవసంఘ నాయకులు పాల్గొన్నారు. కాగా కాత్రపల్లికి చెందిన చిన్నారుల కోలాటాలు నృత్య ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది.

## గ్రామాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



దొరవారిసత్రం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త : దొరవారి సత్రం మండల పరిధిలోని గ్రామాల్లో బుధవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామాల్లో ఉన్న కృష్ణుని విగ్రహాల ముందు పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం గ్రామాల్లో అధిక సంఖ్యలో పిల్లలచే కృష్ణుడి వేషాలు, ఆడపిల్లలకు గోపికల వేషధారణలు వేసి శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. పెద్దలు కృష్ణ మందిరాల వద్ద ఉట్టి కొట్టి భజనలు ఏర్పాటు చేశారు.

## అలరించిన గోపికలు, చిన్ని కృష్ణులు



తొట్టంబేడు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త : శ్రీకృష్ణాష్టమి సందర్భంగా పట్టణంలోని చెంచులక్ష్మి కాలనీ సమీపంలో ఉన్న శ్రీకృష్ణ మందిరంలో వెలసిన స్వామివారికి విశేషపూజలు, అభిషేకాలు నిర్వహించి అలంకరణ చేపట్టారు. కాగా పలువురు చిన్నారులు గోపికలు, శ్రీకృష్ణుని వేషధారణలో అలరించారు. చిన్నారి అనన్య గోపిక వేషధారణలో శ్రీకృష్ణునికి పూజలు చేస్తూ కనువిందుచేయగా, చిన్నారులు మునిహర్షిత, లక్ష్మివల్లభసాయి శ్రీకృష్ణలు కృష్ణుని వేషధారణలోఅలరించారు.

## వైసీపీ 175 స్థానాల్లో విజయం తథ్యం

**- వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి**



బాలాయపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త: 2024లో జరగనున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 175 స్థానాల్లో విజయం సాధిస్తుందని వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పాపిరెడ్డిపల్లి గ్రామంలో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో మరలా గెలిచి జగన్మోహన్‌రెడ్డి సీఎం అవుతారన్నారు. దేశంలో ఎక్కడా లేనని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు సీఎం పేదలకు అందిస్తున్నారన్నారు. పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. గ్రామస్థులు చెప్పిన పలు సమస్యలు తెలుసుకుని పరిష్కరించమని అధికారులకు సూచించారు. ఆయన వెంట ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, గోపికృష్ణారెడ్డి, వెంకటసుబ్బయ్య, తహసీల్దారు శ్రీనివాసులు, ఏవో శిరీష తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పెద్దపల్లి గంగమ్మ ఆలయంలో ఘనంగా శతచండీయాగం



కుప్పం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త : కుప్పం కొత్తపేటలో వెలసిన శ్రీ ప్రసన్న పెద్దపల్లి గంగమాంబ ఆలయంలో కుంబాభిషేక కార్య క్రమాల్లో భాగంగా బుధవారం శతచండీయాగాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కలశార్చన, మహాచండిక యాగం, కూష్మాండబలి, మహాపూర్ణాహుతి తదితర కార్యక్రమాలను వేదపండితులు శాస్త్రోకంగా నిర్వహించారు. ఆలయం వద్ద పెద్ద ఎత్తున అన్నదానం చేపట్టారు. ఆలయాన్ని చిత్తూరు ఎంపి రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ చైర్మన్ డా॥ సుధీర్‌లు సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త శివకుమార్ వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమాల్లో కార్యదర్శి రాజప్ప, ఆలయ కమిటీ సభ్యులు, ఎపిఐడిసి డైరెక్టర్ నందకుమార్, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



కుప్పం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త : స్థానిక గుడుపల్లె రోడ్డులో వెలసిన శ్రీ కృష్ణార్జున ఆలయంలో బుధవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణ, విశేష పూజలు నిర్వహించారు. పలువురు తమ చిన్నారులను చిన్నికృష్ణుల వేషధారణవేసి ఆలయంకు వచ్చి సందడి చేశారు. ఆలయంకు వచ్చిన భక్తులకు ఆలయ ధర్మకర్త బిఎం దయానిధి స్వామివారి దర్శనం, ప్రసాదాల పంపిణీ చేపట్టారు. సాయంత్రం వరకు ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అలాగే స్థానిక టిబి రోడ్‌లోని సుజ్ఞానంద ఆశ్రమంలో సైతం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిపారు.

## టిటిడికి తొమ్మిది టన్నుల కూరగాయల వితరణ



శాంతిపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త : తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి)కు శాంతిపురం జడ్పీటిసి శ్రీనివాసులు, అతని మిత్ర బృందం తొమ్మిది టన్నుల కూరగాయలను వితరణగా అందించారు. అలాగే కాణిపాకం ఆలయంకు రెండున్నర టన్నుల కూరగాయలు అందించారు. జడ్పీటిసి మాట్లాడుతూ శ్రీవెంకటేశ్వరస్వామి కరుణతోనే తాము ఆయనకు సేవచేసే భాగ్యం కలిగిందన్నారు. తన మిత్రులు లోకనాథరెడ్డి, బాబు, రవి, మంజునాథరెడ్డి, సుధాకర్‌రెడ్డి, రమేష్‌రెడ్డిల సాయంతో కూరగాయలు టిటిడికి అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ రెస్కో చైర్మన్ చక్రపాణిరెడ్డి, నేతలు పట్టాభి, విజలాపురంబాబు, సుబ్బరాజు, కృష్ణమూర్తి, సుకుమార్, నిసార్, రామకృష్ణారెడ్డి, మురళి మోహన్‌రెడ్డి, తేజ మోహన్, లోకేష్‌రెడ్డి, విజయ్‌కుమార్, సోమశేఖర్, నాగేష్, శంకర్ పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకంకు 3 టన్నుల కూరగాయలు వితరణ



కాణిపాకం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంకు ఓ భక్తులు నిత్యాన్నదాన పథకంకు బుధవారం 3 టన్నుల కూరగాయాలను విరాళంగా అందజేశారు. జిల్లాలోని శాంతిపురంకు చెందిన శ్రీనివాసులు బృందం నిత్యాన్నదాన పథకంకు సుమారు 3 టన్నుల కూరగాయలను విరాళంగా అందజేశారు. వీటిని దాతలు ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ కోదండపాణిలకు అందజేశారు. దాతలకు

## జగనన్న పాలనతో ఆకర్షణ...సీనియర్ దేశం నేతల వలస

**భారీ జనంతో వైకాపాలో చేరిన ముత్యాలు**



బహిరంగ సమావేశంలో ఎంఎల్ఏను సత్కరిస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ అవిర్భావం నుంచి సేవలందించిన సీనియర్లు సైతం జగనన్న పాలనను మెచ్చి, నచ్చి వైకాపాలో చేరుతున్నారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. బుధవారం శ్రీకాళహస్తి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముత్యాల పార్థసారథి తన అనుచరులతో వైకాపాలో చేరారు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా పట్టణంలో వైకాపా బ్యానర్లు జెండాలు, ఫ్లెక్సీలు రెప రెప లాడాయి. ఈ సందర్భంగా బేరి వారి మండపం వద్ద భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభలో ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో ఎంతో కాలంగా తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న వారు నేడు వైకాపాలో చేరుతున్నారంటే వైకాపా పాలన తీరును ప్రతి ఒక్కరు గమనించా లన్నారు. మేము గెలిస్తే బెంగుళూరు వెళతామన్నారు. కానీ తాము ఇక్కడే ప్రజలకు 24గంటలు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నా మన్నారు. 35 సంవవత్సరాలు పరిపాలించిన వారు ఎన్నికల సమయంలో ఓట్ల రాజకీయ చేయటం తరువాత హైదరాబాదుకు మకాం మార్చటం అనవాయితిగా మారిందన్నారు. కానీ తాము కరోనా కాలంలో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ తమకు కరోనా సోకినా ప్రజలకు సేవలందించటం సహాయం చేయటం మరువలేదన్నారు. నేడు ఎవరికి ఏ కష్టం వచ్చినా నష్టమొచ్చినా తామున్నా మంటూ ఆదుకుంటున్నామన్నారు. తమకు అత్యధిక మెజారిటితో గెలిపించిన ప్రజలకు సేవ చేయటం కన్నా తమకు ఏదీ ఎక్కువ కాదన్నారు. ఈ జీవితం ప్రజలకే అంకితమన్నారు.

**మేము చేసిన సేవలే గెలిపిస్తాయి:**

తాము ఐదేళ్ళ పాటు ప్రజలకు అందుబాటులో ఉన్న తమ సేవలే తమకు శ్రీరామరక్ష అన్నారు. మేము అందించిన సేవలే మమ్ములను మళ్ళీ గెలిపిస్తుందన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపు తున్న తాము, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న జగన్నసేవలే రాబోవు రోజుల్లో మళ్ళీ అత్యధిక మెజారిటి సాధించి పెడతాయని వివరించారు. పార్టీలో చేరిన ముత్యాల పార్థసారధి, పవిత్రమ్మ, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు తదితరులు ప్రసంగించారు.

**భారీ ఊరేగింపు:**

బుధవారం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యాల పార్థసారధి వైకాపాలో చేరిన సందర్భంగా భారీ ఊరేగింపు నిర్వహించారు. నాలుగుమాడావీధుల్లో బారీ ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసారు. వైకాపా జెండాలు రెప రెపలాడించారు. భారీ ఎత్తున బాణ సంచాను కాలుస్తూ సన్నిధి వీధి నుంచి ఊరేగింపు జరిపారు. సారధి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు.

## గడప గడపకు సంక్షేమం... అదే ప్రభుత్వ లక్ష్యం

**-ఆత్మీయ పలకరింపులో చెవిరెడ్డి లక్ష్మీ**



తిరుపతిరూరల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త: జగనన్న ప్రభుత్వంలో ప్రతి గడపలో సంక్షేమ కాంతులు వెదజల్లుతున్నాయని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ అన్నారు. గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని బుధవారం పేరూరు గ్రామ పంచాయతీలో నిర్వహించారు. పేరూరు గ్రామ పంచాయతీ పరిధిలోని విద్యానగర్, ఎన్జీవో కాలనీ ప్రాంతాలలో ఆమె పర్యటించారు. ప్రతి గడపకు వెళ్ళి మహిళలను పలకరించడంతో పాటు అందుతున్న సంక్షేమ ఫలాలపై ఆరా తీసారు. అర్హులకు సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి, సర్పంచ్ దామినేటి కేశవులు, ఉప సర్పంచ్ పరంధామరెడ్డి, ఎంపిటిసి మూలం చంద్రమోహన్‌రెడ్డి, పంచాయతీ అధ్యక్షుడు జానకిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




దహనక్రియలు

పేదల పెన్నిధి, శ్రీబొమ్మరాజుపురం మాజీ సర్పంచ్, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు శ్రీయుతులు గుంటమడుగు సుదర్శనవర్మరాజు గారు బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు. తదుపరి గురువారం సాయంత్రం 3.00గంటలకు స్వగ్రామంలో దహనక్రియలు జరుగునని తెలియజేయడమైనది.

శ్రీ గుంటమడుగు సుదర్శనవర్మరాజు
శ్రీబొమ్మరాజుపురం గ్రామం
వడమాలపేట మండలం

ఇట్లు :
భార్య : జి.సుబ్బరత్నమ్మ
కుమారులు : జి.నారాయణరాజు, జి.వినోద్‌వర్మ, జి.రవివర్మ
కుమార్తె : కె.విజయరాజు - అల్లుడు : కె.రాజేకుమార్